కొలువుదీరిన గణనాథులు


డిచ్‌పల్లిలో సార్వజనిక్ గణేశ్ మండలి వినాయకుడు


సిరికొండలో పూజలు చేస్తున్న భక్తులు


ధర్పల్లిలో..


కేశపల్లిలో..


కలెక్టరేట్‌లో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న కార్యాలయ సిబ్బంది

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్ రూరల్/ఖలీల్‌వాడి/నిజామాబాద్ సిటీ/సుభాష్‌నగర్/సుభాష్‌నగర్/మోపాల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో సోమవారం వినాయకచవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వాడవాడల్లోనూ వివిధ యువజన సంఘాలు, స్థానిక యువకుల ఆధ్వర్యంలో విభిన్న అకృతుల్లో మండపాలను ఏర్పాటు చేసి, గణనాథులను ప్రతిష్ఠించారు. అంతకుముందు వినాయక విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి, మండపాల వద్దకు తీసుకువచ్చారు. అనంతరం గణపతుల ప్రతిమలకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు, కోలాటాలు, నృత్యాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన శ్రీ ఓం గణేశ్ మండలి గణనాథుడికి అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ జయరామ్ కుటుంబసమేతంగా పూజలు నిర్వహించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్)లో ప్రతిష్ఠించిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో కొనసాగిన పూజాకార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


మహారాష్ట్రలోని పాలజ్ గణేశ్ వద్ద జెడ్పీ చైర్మన్


పరేడ్‌గ్రౌండ్‌లో పూజలు చేస్తున్న అదనపు డీసీపీ ..


నగరంలోని బడా రాంమందిర్ వద్ద..


ఆర్యవైశ్య యువజన సంఘం శతాబ్ది వేడుకలు


సత్యనారాయణ స్వామి ఆలయంలో..


కన్యకాపరమేశ్వరీ ఆలయంలో గణనాథుడు

విఘ్నేశ్వరుడికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి, బీజేపీ నాయకుడు ధన్‌పాల్ పూజలు..

రాష్ట్రంలోని ప్రజలందరూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో సుభిక్షంగా ఉండాలని గణనాథున్ని ప్రార్థించినట్లు ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. వినాయక చవితి పురస్కరించుకుని నగరశివారులోని మహాలక్ష్మీనగర్‌లో గల తన నివాసంలో ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నగరంలోని ప్రగతినగర్‌లోగల బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ తొలి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక మండపాలకు విద్యుత్ అధికారులు, పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


పూజలు నిర్వహిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్


తొలి పూజ నిర్వహిస్తున్న ధన్‌పాల్, పాల్గొన్న నాయకులు


వంజరి సంఘం రావూజీ నవయువ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు

ఆకట్టుకుంటున్న విభిన్న వినాయకులు

నగరంలోని తాణాగల్లి నగరేశ్వరం మందిరంలో వైశ్యరత్న గణేష్ మండలి వజ్రోత్సవం వేడుకల్లో భాగంగా ఆర్యవైశ్యులు నెలకొల్పిన గణపతి ఆకట్టుకుంటుంది. కుమారస్వామి తారకాసురడిను సంహరించే విధంగా సెట్టింగ్ వేశారు. పోచమ్మగల్లిలో రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో 58 ఫీట్ల గణపతిని ఏర్పాటు చేశారు. బోర్గాం(పీ) బ్రిడ్జి ప్రక్కన సత్య నా రాయణ స్వామి ఆలయంలో నిర్మించనున్న పాతాళ గణపతి ఆలయ నిర్మాణానికి దాతలు, భక్తులు సహకరించాలని ఆలయ వ్యవస్థాపకుడు బాల శ్రీనివాస స్వామి కోరారు.


వినాయక్ నగర్‌లో..

క్లుప్తంగా

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రూ.5,177 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు 22న జిల్లాకేంద్రంలో ఫీజు దీక్ష నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో పేద విద్యార్థులు చదువు, ఉద్యోగాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. నాయకులు గణేష్, వేణు, రాహుల్, శ్రీకాంత్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎమ్మెల్సీ కవిత క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి భారత్ జాగృతి అధ్వర్యంలో విద్యార్థినులు, మహిళా నేతలు, జాగృతి నాయకులు క్షీరాభిషేకం చేశారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేవిధంగా విశేషంగా కృషి చేస్తున్న కవితకి ధన్యవాదాలు తెలిపారు. మహిళా ప్రతినిధులు అపర్ణ, సుమనరెడ్డి, విశాలినిరెడ్డి, నరాల సుధాకర్, లక్ష్మినారాయణ, నాయకులు చిన్నుగౌడ్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నిజామాబాద్‌నాగారం: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ పేర్కొన్నారు. నగరంలోని ధర్నాచౌక్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ కోసం చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం ఐదోరోజు కొనసాగింది. దీక్షకు ఆయన హాజరై,సంఘీభావం తెలిపి మాట్లాడారు. వర్గీకరణ కోసం బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎంపీలు బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావలన్నారు. నాయకులు కంటేశ్వర్ బీరప్ప, సలీం ,పెద్దోళ్ల యమున, స్వప్న, అబ్బమ్మ, ప్రవీణ్, మారుతి పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామంలో భాగస్వాములు కావాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ గ్రామంలో భాగస్వాములు కావాలని మంచిప్ప సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ పిలుపునిచ్చారు. మండలంలోని మంచిప్పలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛత కోసం నా వంతు కర్తవ్యం ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఉపసర్పంచ్ జగదీశ్ యాదవ్, జై భారత్ యూత్ అధ్యక్షుడు సాయిరాం, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీజీ హెచ్‌ఎంల బదిలీ

సిరికొండ: మండలంలోని వివిధ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పలువురు పీజీ హెచ్‌ఎంలు బదిలీ అయ్యారు. సిరికొండ జెడ్పీహెచ్‌ఎస్ పీజీహెచ్‌ఎం సీతాదేవి, ఇందల్‌వాయి మండలం తిర్మన్‌పల్లికి బదిలీ అయ్యారు. గడ్కోల్ జెడ్పీహెచ్‌ఎస్ పీజీ హెచ్‌ఎం లాల్‌సింగ్ కొండాపూర్‌కు, తాళ్లరామడుగు జెడ్పీహెచ్‌ఎస్ పీజీహెచ్‌ఎం రాములు తూంపల్లికి బదిలీ అయ్యారు. ధర్పల్లి మండలంలోని చల్లగర్గె జెడ్పీహెచ్‌ఎస్ పీజీహెచ్‌ఎం మున్నా కొందూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు బదిలీపై వచ్చారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గత తొమ్మిదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాగంపేట్ గ్రామంలో యాంకర్ సావిత్రి ఇంటి వద్ద వారి దంపతులకు కరపత్రం అందజేసి, బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోటీలో ఉంటాం


మాట్లాడుతున్న ఎంఐఎం నాయకులు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎంఐఎం పోటీల్లో ఉండాలనే ఆలోచనతో ఉన్నట్లు ఎంఐఎం జిల్లా అధ్యక్షులు షకీల్‌పాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ నిజామాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17న పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 25న మిలాద్- ఉన్- నబీ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని దారుస్సలాంలో ఎంఐఎం పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులతో అధినేత అసదుద్దీన్ ఓవైసీ సమావేశం ఉంటుదన్నారు. సమావేశంలో అర్బన్ సెగ్మెంట్ నుంచి పార్టీ తరఫున అభ్యర్థిని నిలపాలని కోరనున్నట్లు చెప్పారు. అధిష్టానం అభ్యర్థిత్వం ఎవరికి ఖరారు చేసినా కలిసికట్టుగా గెలిపించుకుంటామని అన్నారు. డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం, కార్పొరేటర్లు, ఎంఐఎం నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరికొండ కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఎంపికైనట్లు హెచ్‌ఎం షేక్ పర్వీన్, పీఈటీ స్వప్న మంగళవారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-16 విభాగంలో జావెలిన్‌త్రోలో విద్యార్థిని శిరీష ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో, ఇందు ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. వరంగల్‌లో ఈ నెల 21 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-14 విభాగంలో హైజంప్, లాంగ్ జంప్‌లో అంజలి బంగారు పతకం, జావెలిన్ త్రోలో శిరీష బంగారు పతకం, సంధ్యరాణి హైజంప్‌లో వెండి పతకం, అంజలి జావెలిన్ త్రోలో వెండి పతకం, ఇందు రన్నింగ్‌లో వెండి పతకం, మౌనిక షాట్‌పుట్‌లో రజతం, హారిక షాట్‌పుట్‌లో రజతం, లక్ష్మీ హైజంప్‌లో రజతం, గాయత్రి లాంగ్ జంప్‌లో రజత పతకం సాధించారని తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు మొత్తం పది పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్ సాధించారని తెలిపారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


సమ్మెలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

ఖలీల్‌వాడి: అంగన్‌వాడీ సిబ్బందిపై ప్రభుత్వం వివక్షత విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ బాబు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె మంగళవారం తొమ్మిదర రోజుకు చేరింది. ఈసందర్భంగా ఆయన సమ్మెకు మద్దతు, తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అధికారులు వేధింపులను, బెదిరింపులను మానుకోవాలన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, ప్రాజెక్టు నాయకులు సరిత, జరీనా సునీత, లలిత, అంజలి విజయ, శివ రాజమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

'గణనాథుడికి అంగన్‌వాడీల వినతి'


మోపాల్‌లో గణనాథుడికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం కళ్లు తెరిపించాలని మోపాల్‌లో గణనాథుడికి మంగళవారం వారు వినతిపత్రం అందజేసి నిరసన తెలియజేశారు. అంగన్‌వాడీలు రాజ్యలక్ష్మీ, సువర్ణ, గంగామణి, సూర్యకళ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను గడపగడపకు తీసుకెళ్తాం



డిచ్‌పల్లి: హైదరాబాద్ తుక్కుగూడలో ఇటీవల నిర్వహించిన విజయభేరీ సభలో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు (హామీ)లను క్షేత్రస్థాయిలో గడపగడపకు తీసుకెళ్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం హామీలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీటీసీ సీహెచ్‌నర్సయ్య, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, నాయకులు కంజర రవి, పెద్దోళ్ల శ్రీనివాస్, గంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రామారావు, ఇబ్రహీం, రాజన్న ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,240	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	18	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	35	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	75	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి-1.35,7.25
మార్క్ ఆంటోని(తెలుగు)-4.30
చాంగులే బంగారురాజా (తెలుగు)-10.20

స్క్రీన్-2 సోదర సోదరీమణులారా-11.00
బిచ్చగాడు-1.20,10.25
జవాన్(తెలుగు)-4.20
మార్క్ ఆంటోని(తెలుగు)- 7.30

స్క్రీన్-3 మార్క్ ఆంటోని(తెలుగు)-10.30
జవాన్(హిందీ)- 1.25,7.20,10.30
చాంగులే బంగారు రాజా -4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2 చాంగులే బంగారురాజా-12.00
బిచ్చగాడు(తెలుగు)-2.50
జవాన్(తెలుగు)- 5.40
జవాన్(హిందీ)-9.15

స్క్రీన్-3 రామన్న యూత్(తెలుగు)-12.50
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)-3.35,10.10
ఖుషి(తెలుగు)- 6.45

స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-10.25, 7.00
ది నన్-2(ఇంగ్లీష్)- 1.35
చాంగులే బంగారురాజా-4.10,10.10

దేవి మార్క్ ఆంటోని
నటరాజ్ జవాన్(హిందీ)
లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
విజయ్ జవాన్(తెలుగు)

సంక్షిప్తం

క్షతగాత్రులకు చేయూత



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లింగసముద్రం గ్రామానికి చెందిన కొట్టాడి చిన్నయ్య, ఆయన భార్య, కూతురు, కొడుకు గాయపడ్డారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఘటనా స్థలంలో తన వాహనాన్ని ఆపారు. క్షతగాత్రులకు ధైర్యం చెప్పి, 108 అంబులెన్స్‌ను సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులకు ఫోన్ చేసి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు.

రోడ్డుపై గుంత పూడ్చివేత



సిరికొండ: మండల కేంద్రం నుంచి భీంగల్ వెళ్లే మార్గంలో రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతను సత్యశోధక్ పాఠశాల సిబ్బంది మంగళవారం పూడ్చివేశారు. ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రిన్సిపాల్ నర్సయ్య గుంతల్లో మొరం పోయించి పూడ్చి వేయించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న పంపిణీ చేశారు. లక్ష్మాపూర్ సర్పంచ్ కైలాస్, ఎంపీటీసీలు పోతే రాజు, గడ్డం గంగారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కుంచాల రాజు, అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ పత్రాలు..



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి సహకార సంఘంలో మంగళవారం పలువురు రైతులకు పంట రుణం మాఫీ పత్రాలను డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్ అందజేశారు. కార్యదర్శి తేజాగౌడ్, క్యాషియర్ రాజన్న, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.